జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: జమలాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజామునే అర్చకులు స్వామివారికి పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామివారికి పట్టువస్త్రాలు ధరింపచేసి ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు పాలపొంగళ్లు తయారు చేసి స్వామివారికి నివేదించారు. కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, ఆలయ పర్యవేక్షకులు శ్రీనివాస్, ముఖ్య అర్చకులు విజయదేవశర్మ, సుదర్శనశాస్త్రి, సీనియర్ అసిస్టెంట్ కే.విజయకుమారి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

జీళ్ల చెరువు ఆలయంలో ప్రత్యేక పూజలు

వేంకటేశ్వరస్వామి ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

కూసుమంచి, డిసెంబర్ 9: మండలంలోని జీళ్లచెరువులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం చివరి శనివారం కావడంతో భక్తుల రద్దీ కనిపించింది. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం కావడంతో ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈవో నారాయణాచార్యులు, చైర్మన్ బూర్లె వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి, డిసెంబర్ 9: మండలంలోని జీళ్లచెరువులోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. రాయల నాగేశ్వరరావు, బూర్లె వీరబాబు, జొన్నలగడ్డ రవి, మంకెన వాసు, బానోత్ పీర్యానాయక్, బానోత్ వినోద, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, హఫీజుద్దీన్, పోటు లెనిన్, అంజయ్య పాల్గొన్నారు.

వైకుంఠ రథం వితరణ

తిరుమలాయపాలెం పంచాయతీకి వితరణ చేసిన వైకుంఠ రథం

తిరుమలాయపాలెం, డిసెంబర్ 9: మండల కేంద్రానికి చెందిన మద్దినేని కృష్ణయ్య ఆయన తల్లిదండ్రులు మద్దినేని అప్పయ్య, నర్సమ్మ రాజా జ్ఞాపకార్థం పంచాయతీకి వైకుంఠ రథాన్ని వితరణ చేశారు. గ్రామంలో మృతిచెందిన వారి పార్థివదేహాలను వైకుంఠధామానికి ఉచితంగా తరలించేందుకు మద్దినేని కృష్ణయ్య అందజేసిన వైకుంఠ రథం ఉపయోగపడుతుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు. పంచాయతీకి వైకుఠ రథం అందజేసిన మద్దినేని కృష్ణయ్యను సర్పంచ్ కొండబాల వెంకటేశ్వర్లు, పలువురు పెద్దలు తదితరులు అభినందించారు.

నాగేంద్రమ్మ కుటుంబానికి పరామర్శ

ఎర్రుపాలెం, డిసెంబర్ 9: మండల పరిధిలోని రేమిడిచర్ల గ్రామానికి చెందిన కుక్కల మురళీ తల్లి నాగేంద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ నాయకులు శనివారం పరామర్శించారు. ముందుగా నాగేంద్రమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పంబి సాంబశివరావు, సర్పంచ్ పురుషోత్తంరాజు, యూత్ నాయకులు కొండేపాటి సాంబశివరావు, భాస్కర్‌రెడ్డి, గుర్రాల పుల్లారెడ్డి, సగ్గర్తి కిశోర్, దేవరకొండ రవి, మౌలాన, భాస్కర్, ప్రకాశ్, సుధీర్ పరామర్శించిన వారిలో ఉన్నారు.

ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మధిర, డిసెంబర్ 9: మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని మధిర ఆర్టీసీ డిపో మేనేజర్ దేవదానం, మధిర సీఐ వసంత్‌కుమార్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం మధిర డిపోలో ఉచిత బస్సు సౌకర్యాన్ని వారు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలు కోసం ప్రభుత్వం కల్పించిన ఈ బస్సు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెండెం లలిత, నాయకులు సూరంశెట్టి కిశోర్, పాటిబండ్ల సత్యంబాబు, దేవిశెట్టి రంగారావు, కందుల పాపారావు, బరకయ్య, నర్సింగులు, నరేశ్, మంద సాయికుమార్ పాల్గొన్నారు.

మధిర : బస్సు ప్రయాణాన్ని ప్రారంభిస్తున్న డిపో మేనేజర్

కూసుమంచిలో.. నాయకుల సంబురాలు

మహాలక్ష్మి మహిళలకు వరం

కూసుమంచి, డిసెంబర్ 9: కూసుమంచిలో కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా రాష్ట్రంలో శనివారం నుంచి మహిళలకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేస్తూ సూర్యాపేట-ఖమ్మం రహదారిపై సోనియా చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. కూసుమంచి సెంటర్‌లో సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు జూకూరి గోపాల్‌రావు, జొన్నలగడ్డ రవికుమార్, బొల్లంపల్లి సుధాకర్‌రెడ్డి, బానోత్ పీర్యానాయక్, మంకెన వాసు, ఎడవల్లి రాంరెడ్డి, బజ్జూరి వెంకటరెడ్డి, హఫీజుద్దీన్, మాదాసు ఉపేందర్, బారి వీరభద్రం, సేట్రాం నాయక్, బానోత్ వినోద తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు

మధిర, డిసెంబర్ 9: పట్టణంలోని వర్తక సంఘంలో ఉన్న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో దాతలు పుల్లఖండం చంద్రశేఖర్, కొదమగుండ్ల వెంకటాచార్యులు, మాదిరాజు దుర్గాప్రసాద్, మిర్యాల కొండలరావు, మరీదు రమేశ్, అశోక్, శ్రీను, వాసు వితరణతో అనాథలు, యాచకులకు అన్నదానం నిర్వహించారు. కపిలవాయి జగన్మోహన్‌రావు, వెచ్చా శ్రీనివాసరావు, పుల్లఖండం చంద్రశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సోనియా గాంధీ జన్మదినం

మధిర, డిసెంబర్ 9: కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను శనివారం నిర్వహించారు. నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చావా వేణు, సూరంశెట్టి కిశోర్, మిరియాల వెంకటరమణగుప్త, రంగా హనుమంతరావు, తూమాటి నవీన్‌రెడ్డి, అద్దంకి రవికుమార్, దారా బాలరాజు, పులిబండ్ల చిట్టిబాబు, కర్నాటి రామారావు, నిడమనూరు వంశీ, జహంగీర్, పాటిబండ్ల సత్యంబాబు, సుధాకర్, మెండెం లలిత పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం, డిసెంబర్ 9: తిరుమలాయపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ వర్గ విభేదాలు మొదలయ్యాయి. మండల కేంద్రంలో శనివారం జరిగిన సోనియగాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాసరావు, మంత్రి పొంగులేటి అనుచరుడు సొసైటీ డైరెక్టర్ చావా శివరామ కృష్ణ వర్గీయులు వేర్వేరుగా నిర్వహించారు.

రేపు కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ డే

మామిళ్లగూడెం, డిసెంబర్ 9 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా వాయిదా వేసిన గ్రీవెన్స్ డే కార్యక్రమాన్ని ఇక ప్రతి సోమవారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ వీపీ గౌతమ్ శనివారం ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నుంచి నిర్వహించే గ్రీవెన్స్ డేను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని పేర్కొన్నారు.

నేటి నుంచి ఓపెన్ పీజీ తరగతులు

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబర్ 9 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ద్వారా నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ కళాశాలలోని రీజనల్ సెంటర్‌లో ద్వితీయ సంవత్సరం పీజీ చదువుతున్న విద్యార్థులకు ఈ నెల 10వ తేదీ నుంచి తరగతులు ప్రారంభిస్తున్నట్లు రీజినల్ కో-ఆర్డినేటర్ జాకీరుల్లా శనివారం ప్రకటనలో తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దివ్యాంగుల వారోత్సవాలు

మధిర, డిసెంబర్ 9: ప్రపంచ దివ్యాంగుల వారోత్సవాల సందర్భంగా శనివారం మధిరలోని మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో దివ్యాంగ పిల్లలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని రిటైర్డ్ ఎంపీడీవో మాధవరపు నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యునైటెడ్ నేషన్స్ ఆర్గనైజేషన్ తీర్మానం ప్రకారం ప్రపంచంలోని దివ్యాంగుల శ్రేయస్సు, గౌరవం, సంరక్షణ, సమాన అవకాశాలు కల్పిస్తూ వారి ఎదుగుదలకు ప్రోత్సహించేలా ముందడుగు వేసిందన్నారు. 1992 నుంచి డిసెంబర్ 3 నుంచి 9 వరకు దివ్యాంగుల వారోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మదర్ థెరిస్సా సేవాసదనం వ్యవస్థాపకురాలు నల్లపు స్వర్ణలత పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

టేబుల్ టెన్నిస్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ

ఖమ్మం సిటీ, డిసెంబర్ 9: టేబుల్ టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో ఖమ్మం జిల్లాకు చెందిన క్రీడాకారులు ప్రతిభకనబర్చి పలువురు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో అండర్-19 విభాగంలో జరిగిన స్కూల్ గేమ్స్‌లో ఖమ్మానికి చెందిన బాలికలు, బాలుర జట్లు హైదరాబాద్, మెదక్ జట్లను ఓడించి కాంస్య పతకాలు సాధించారు. సత్తా చాటిన వారిలో బీ తరుణ్, ఎస్‌కే ఫజల్, ఎండీ అప్నా, ఎండీ అనస్, బాలికల్లో ఎం నిరీక్షణ, వీ సౌమ్య, అనంతకుమారి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. వారు ప్రభుత్వ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు కావడం గమనార్హం. అండర్-19 విభాగంలో నిరీక్షణ, బానోత్ కుమారి, ఈ తరుణ్ రాష్ట్రస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎంపికై ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్‌లో సరికొత్త చరిత్ర సృష్టించారు. వీరు ఇండోర్‌లో జరుగనున్న జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారు. వీరంతా గత రెండు సంవత్సరాలుగా ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సాంబమూర్తి పర్యవేక్షణలో శిక్షణ పొందుతున్నారు. విజేతలతోపాటు జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, కోచ్‌ను కలెక్టర్ వీపీ గౌతమ్, జిల్లా యువజన, క్రీడల అధికారి సునిల్‌రెడ్డి, అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులు

భక్తిశ్రద్ధలతో అయ్యప్పల పడిపూజ

పాల్వంచ, డిసెంబర్ 9 : శ్రీధర్మ శాస్తా సేవా సమితి ఆధ్వర్యంలో పాల్వంచలోని రుక్మిణీ రాధాకృష్ణ ఆలయంలో బీవీఆర్ గురుస్వామి ఆధ్వర్యంలో శనివారం మహా పడిపూజ నిర్వహించారు. కేటీపీఎస్ 7, 5, 6 దశల సీఈలు, ఇంజినీర్లు, యూనియన్ల లీడర్లు పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో చెరుకు అశోక్, హరిరమేశ్, చెరుకు అయోధ్య, ఇ.రాంబాబు, రెడ్డి, వెంకటేశ్వర్లు, కందుకూరి శ్రీనివాస్, కేశవన కోటేశ్వరరావు, ధర్మరాజు శ్రీనివాస్, పిట్ట వెంకట్‌రెడ్డి, వీరనారాయణ, ఎల్ఐసీ నరసింహారావు, లక్ష్మణ్, రామాచారి, రావుల మురళి, కొండ అశోక్ పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు